## సరిహద్దు చెక్ పోస్ట్ తనిఖీ చేసిన సిపి అంబర్ కిషోర్ ఝ



8 లో

స్వేచ్ఛ దినపత్రిక

# సూర్య


www.suryaa.com



## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 23 | మార్చి | 2024 | పేజీలు : 10




# బరిలో ఎవరో?

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 22, మేజర్ న్యూస్: అభ్యర్థుల ఎంపికపై అధికార కాంగ్రెస్ , బిజేపిలో ఉత్కంఠ నెలకొంది. బిజేపి అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అంటూ ప్రచారం జరుగుతున్న అధికారికంగా అధిష్టానం నుండి ప్రకటన రావాల్సి ఉండగా మరి కొందరు తాము పోటీలో ఉన్నామంటు ప్రకటన చేస్తున్నారు. ఇంకా కాంగ్రెస్ పార్టీలో రోజు రోజు కో కొత్త పేరు వస్తుండడంతో ఇటు అశావహులలోను అటు కేడర్ లో ఎడతెగని ఉత్కంఠ నెలకొంది. అధికార కాంగ్రెస్ పార్టీ లో ఇప్పటికే పోటీకి సిద్దమైన అభ్యర్థులు అధిష్టానం పెద్దలను కలిశారు. తమ కు టికెట్ ఇస్తే గెలుపు సునాయాసమంటూ ప్రొఫైల్‌ను పార్టీ పెద్దల ముందు మిగతా 2లో..

వరంగల్ లోక్ సభ స్థానం కోసం హస్తిన స్థాయిలో కసరత్తు

కాంగ్రెస్, బిజేపిలో ఇంకా అధికారికంగా తేలని జాబితా

ఇటు ఆశావహులు... అటు కేడర్‌లో ఎడతెగని ఉత్కంఠ

## దేశం కోసం మరోసారి
# మోదీ రావాలి

పదేళ్లలో అవినీతి మచ్చలేని బీజేపీ ప్రభుత్వం

బీజేపీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి అజ్మీర సీతారాం నాయక్



బీజేపీ మాజీ ఎమ్మెల్యే, క్లస్టర్ ఇన్‌చార్జి ధర్మారావు 2లో..

## రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహమ్మద్



2 లో

## మాదిగల రాజకీయ ఎదుగుదలను
# అడ్డుకున్న కడియం శ్రీహరి

40 ఏళ్లుగా మాదిగ అని చెప్పుకొని రాజకీయంగా లబ్ధి

తాటికొండ రాజయ్యను, ఆరూరి రమేష్‌ను రాజకీయ కుట్రాలతో మోసం చేశాడు

మాదిగల రాజకీయ ఎదుగుదలను అడ్డుకుంటున్న బిఆర్ఎస్ ఓటు వేయద్దు

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ



2 లో

# బరిలో ఎవరో ?

మొదటి పేజీ తరువాయి..

పెట్టారు. రాష్ట్రానికి చెందిన పార్టీ ముఖ్యులతో కూడా బలంగా సిఫారసు చేయిస్తున్నారు. కేంద్ర కార్యాలయాల్లో ఏం జరుగుతోంది...టికెట్ కోసం ఎవ రెవరు వస్తున్నారనే అంశంపై ఆశావహులు పోటా పోటీగా ఆరా తీస్తుండటం గమనార్హం. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆ పార్టీ వరంగల్ అభ్యర్థిగా ఎవరిని ఖరారు చేస్తుందనే అంశంపై ప్రతి పక్షాలు సైతం ఎదురు చూస్తున్నాయి. పోటీలో నిలబడే అభ్యర్థి పార్టీ పరంగా, సామాజిక సమీకరణాల నేపథ్యంలో తమ అభ్య ర్థికి సమ ఉజ్జీగా ఉంటాడా లేక అంతకు మించి బలంగా ఉంటాడా అనే కోణంలో అటు బిజేపి, ఇటు బీఆర్ఎస్ నేతలు అంచ నాల్లో మునిగి తేలుతున్నాయి. ప్రతి పక్షాల లెక్కలు ఇలా ఉంటే కాంగ్రెస్‌లో ఆశావహులు మాత్రం టికెట్ కోసం విశ్వప్ర యత్నాలు చేస్తున్నారు. వరంగల్ లోక్ సభ స్థానం ఎస్సీ సామాజిక వర్గానికి రిజర్వ్ చేయడం తో రాష్ట్ర, జిల్లా నాయకత్వంలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ముఖ్య నేతలు సైతం వరంగల్ ఎంపి స్థానంపై ఆశలు పెంచుకున్నారు. పార్టీ నాయకత్వం ఎంపి టికెట్ కోసం దరఖాస్తుల అహ్వా నం సందర్భంగా రాష్ట్ర సినియర్ నాయ కులు, మాజీ ప్రజాప్రతినిధులు , ముఖ్య నేతలు వరంగల్ ఎంపి టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే వరంగల్ ఎంపి టికెట్ ను స్థానిక నాయకులకే ఇవ్వాలని పట్టుబడుతున్నారు. వరంగల్ ఎంపి టికెట్ కోసమే బిఆర్ఎస్ పార్టీ కి చెందిన సిట్టింగ్ ఎంపి పసునూరి దయాకర్ కాంగ్రెస్ చేరారు. దీంతో ఆశావహులు టికెట్ కోసం పోటీ పడుతు ఢిల్లీ పెద్దలను పలు మార్లు కలిసి టికెట్ తమకే ఇవ్వాలని పట్టుబడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిటీలో రెండు సార్లు ఈ సీటుపై చర్చ జరిగింది. నెలాఖరులోగా అధిష్టానం అన్ని స్థానాలకు అభ్య ర్థులను ప్రకటించనుందని సీఎం సంకేతాలు ఇవ్వడంతో ఆశావహుల్లో ఆందోళన పెరుగుతుంది.

## కమలంలో అధికారికంగా....

వరంగల్ ఎంపి స్థానానికి వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అభ్యర్థి అని పార్టీ నేతలు ప్రచారం చేస్తున్నారు. అయితే ఆరూరి పేరు ను బిజేపి అధిష్టానం అధికారంగా ప్రకటించవలసి ఉంది. ఇటీవల ఆరూరి రమేష్ కమలం గూటికి చేరారు. టికెట్ హామితోనే ఆయన బిజేపిలో చేరారు. మొదట్లో వరంగల్ లోక్ సభ స్థానానికి బిజేపి నుండి చాల మంది ప్రయ త్నాలు చేశారు. అయితే బిజేపి అధిష్టానం మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ కే గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం జరిగిందని వార్తలు వస్తున్నాయి. అంతేకాకుండా ఆయన బిజేపి అభ్యర్థి అని పార్టీ నేతలే ప్రచారం చేస్తున్నారు. బిజేపి అధిష్టానం ఆరూరి రమేష్ ను అధికారికంగా ప్రకటించవలసి ఉంది. దీంతో ఆయ న చేర్పుల మీద దృష్టి సారించి ప్రచార కార్యక్రమాలకు సిద్ధం చేసుకుంటున్నారు.



## రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహమ్మద్

### రిజిస్ట్రేషన్ విషయంలో డబ్బుల డిమాండ్

### రూ.19,200 తీసుకుంటూ పట్టుబడిన అధికారిణి




మహబూబాబాద్,టౌన్, మార్చి 22, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం దాట్ల గ్రామానికి చెందిన గుండగాని హరీష్ ఒకఎకరం 28 గుంటల భూమి కొనుగోలు చేశారు అందులో 128 గజాలు రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు రిజిస్ట్రేషన్ కార్యాలయానికి మార్చి మొదటి వారంలో వచ్చారు. రిజిస్ట్రేషన్ చేసేందుకు సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగి వెంకట్ ను కలిసి నగదును ఇవ్వాలని మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ తస్లిమా చెప్పారు. ఈ క్రమంలో హరీష్ లంచం ఇవ్వడం ఇష్టం లేక వరంగల్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఈ క్రమంలోనే శుక్రవారం సాయంత్రం హరీష్ సబ్ రిజిస్టార్ కార్యాలయంలో వెంకట్ కు 19 వేల 200 డబ్బులు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు వారిని శనివారం రోజు ఏసీబీ కోర్టులో హాజరు పరుస్తారని వరంగల్ ఏసీబీ డీఎస్పీ తెలిపారు. అంతేకాకుండా రూ.1,72,000 కు సరైన లెక్కలు లేనందున వాటిని కూడా సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ సోదాలలో వరంగల్ కు చెందిన డీఎస్పి ఏసీబీ సాంబయ్య ఇన్స్పెక్టర్లు జే.శ్యాంసుందర్, రాజు, సునీల్ సిబ్బంది పాల్గొన్నారు

## మాదిగల రాజకీయ ఎదుగుదలను అడ్డుకున్న కడియం శ్రీహరి

హనుమకొండ టౌన్, మార్చి 22, మేజర్ న్యూస్ : ఉమ్మడి వరంగల్ జిల్లాలో మాదిగల రాజకీయ ఎదుగుదలను కడియం శ్రీహరి అడుగడు గునా అడ్డుకున్నారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. శుక్రవారం హనుమకొండ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ 40 సంవత్స రాలుగా మాదిగను అని చెప్పి రాజకీయ లబ్ది పొందడమే కానీ మాదిగ లను ఎదగనివ్వలేదని అన్నారు.మాదిగ సామాజిక వర్గానికి చెందిన నాయకులను తన స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకొని రాజకీయ కుట్రలతో మోసం చేశారని అన్నారు. తాటికొండ రాజయ్యను గుర్తించింది ఎమ్మార్పీఎస్ యే అన్నారు. ఎమ్మార్పీఎస్ నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వరకు ఎదిగిన తాటికొండ రాజయ్యను రాజకీయ కుట్రలతో కడియం శ్రీహరి దెబ్బతీశారని ఆరోపించారు.రాజయ్య పై కావాలనే కడియం శ్రీహరి దుష్ప్రచారం చేయించారు. దానితో రాజయ్య ను ఉప ముఖ్య మంత్రి పదవి నుండి తొలగించేలా చేసే ఆ పదవిని కడియం శ్రీహరి లాక్కున్నారు అని అన్నారు. అదేవిధంగా ఆరూరి రమేష్ రాజకీయ ఎదుగుదలకు కూడా కడియం శ్రీహరి సహకరించలేదని అన్నారు. కాంట్రాక్టర్ స్థాయి నుండి ఎదిగి ప్రజారాజ్యం పార్టీ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి చెందడం మరోసారి ప్రయత్నించి ప్రజల ఆశీర్వాదంతో రెండుసార్లు అధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలవడంతో ప్రజల మధ్య ఉంటూ సేవ చేశారని గుర్తు చేశారు. పసునూరి దయాకర్ కూడా మాదిగ సామాజిక వర్గం సహాయ సహకారాలతో ఎదిగిన వ్యక్తి అన్నారు. పసునూరి దయాకర్ కు కూడా రెండవసారి ఎంపీ టికెట్ దక్కకుండా కుట్రలు కుతంత్రాలు చేసి కడియం శ్రీహరి అడ్డుకున్నారని అన్నారు. ఆఖరికి ఆ టిక్కెట్టు తన బిడ్డకు ఇప్పించుకున్నారని ఎద్దేవా చేశారు. అడు గడుగునా మాదిగల రాజకీయ ఎదుగుదలను అడ్డుకున్న బిఆర్ఎస్ పార్టీకి ఎవరు ఓటు వేయొద్దని ఆయన సూచించారు. మాదిగలను రాజకీ యంగా ఎదగకుండా అనగదొక్కిన కడియం శ్రీహరికి రానున్న పార్లమెం టు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# దేశం కోసం మరోసారి మోదీ రావాలి

ములుగు, సూర్య ప్రతినిధి మార్చి 22 (మేజర్ న్యూస్): కేంద్రంలోని ప్రధాని మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం కుంభకోణాలు, అవినీతి మచ్చలేని పాలన కొనసాగించారని, పదేళ్లో బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేశారని మాజీ ఎంపీ, మహబూబాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి అజ్మీర సీతారాం నాయక్ అన్నారు. దేశహితం కోసం ఎన్నో గట్టి నిర్ణయాలు తీసుకున్న మహనీయుడని కొనియాడారు. శుక్రవారం ములుగులోని డీఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం జరుగింది. ఎంపీ అభ్యర్థితోపాటు క్లస్టర్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు గరికపాటి మోహన్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎంపీ అభ్యర్థి సీతారాం నాయక్ మాట్లాడుతూ దేశం సుభిక్షంగా ఉండాలన్నా, ఎస్సీ, ఎస్టీ, బీసీ అనగారిన వర్గాల అభివృద్ధి జరగాలన్నా మరోసారి కేంద్రంలో మోదీ రావాలని బీజేపీ ఎంపీ అభ్యర్థి అజ్మీర సీతారాం నాయక్ అన్నారు. 2014 నుంచి 2024వరకు పదేళ్ల బీజేపీ పాలనపై ప్రతిపక్షం అవినీతి ఆరోపణలు చేయలేని సుపరిపాలన సాగించారన్నారు. ప్రధాని మోదీ కారణజన్ముడని, ఆ పరమాత్ముడు శ్రీరాముని అంశతోనే దేశంలో మంచి మార్పులు సాధ్యమయ్యాయన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో ఉన్న తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. పార్లమెంట్ సెగ్మెంట్ లో ఈసారి బీజేపీ గెలుపు ఖాయమన్నారు. ఈసారి జరిగే ఎన్నికలు కేవలం మోదీ ఎన్నికలేనని స్పష్టం చేశారు. 500ఏళ్ల పెండింగ్ లో ఉన్న అయోధ్య రామమందిర నిర్మాణం పూర్తయిందని, 370ఆర్టికల్ రద్దు, ట్రిపుల్ తలాక్ రద్దు తదితర చారిత్రక నిర్ణయాలతో ప్రధాని మోదీ దేశ ప్రజలకు భరోసాగా నిలిచారన్నారు. భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలిపిన ఘనుడు మోదీ అని, కరోనా కష్టకాలంలో ప్రపంచానికి వ్యాక్సిన్ ఎక్స్‌పోర్ట్ చేసిన గొప్ప నేత అన్నారు. ములుగు మండలం వెంకటాపూర్ బిడ్డగా మీముందుకు వస్తున్నానని, తాను ప్రొఫెసర్ గా చెప్పిందే చేశానన్నారు. ప్రపంచ గుర్తింపు పొందిన రామప్ప రామలింగేశ్వర స్వామి ఆలయానికి యునెస్కో గుర్తింపు, సమ్మక్క, సారలమ్మ గిరిజన విశ్వవిద్యాలయం కోసం తాను కృషి చేశానని, బీజేపీ అమలు చేసిందన్నారు. ములుగు ప్రాంతానికి కేంద్రీయ విశ్వవిద్యాలయం, పాలిటెక్నిక్ విద్యాసంస్థల ఏర్పాటు పత్రాలు తీసుకొచ్చినా పట్టించుకున్న పాలకులు లేరన్నారు. దేశంలో శ్రీరామున్ని కొలవని కుటుంబ ఉండదని, ఆ శ్రీరాముని కృపతో మళ్లీ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సీనియర్ బిజెపి నేత ధర్మారావు మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని మోదీని మరోసారి గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని, మోదీ పేదల మనిషి అని మాజీ ఎమ్మెల్యే, క్లస్టర్ ఇన్‌చార్జి మార్తినేని ధర్మారావు అన్నారు. ములుగు నియోజకవర్గంలో 303పోలింగ్ బూతులు ఉన్నాయని, ప్రస్తుతం బీజేపీ 303సీట్లు గెలిచిందని, వచ్చే ఎన్నికల్లో మరోసారి గెలిపించుకోవాలన్నారు. 400లకు పైగా స్థానాలను గెలిపించుకొని సుపరిపాలనకోసం కృషి చేయాలన్నారు. పదేళ్లలో కాంగ్రెస్ పార్టీకి బీజేపీని అనే అవకాశం కూడా ఇవ్వకుండా నిజాయితీగా పరిపాలన చేశారన్నారు. కుటుంబం, అన్నదమ్ములు,



సుపరిపాలన అంటే శ్రీరాముని చూసి నేర్చుకోవాలని, బీజేపీ మువ్వూటికి అలాంటి ఆదర్శాలతో ముందుకు వెళ్తోందన్నారు. కాంగ్రెస్ అంటేనే కుటుంబ పార్టీ అని, ప్రాంతీయ పార్టీలనె పెంచిపోషించి వ్యవస్థను నాశనం చేసింది కూడా కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. గుజరాత్ అభివృద్ధి చూసి ప్రధాని మోదీని దేశ ప్రజలు కోరుకున్నారని, వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కూడా యువత, మహిళలు మోదీని గెలిపించుకోవాలని చూస్తున్నారన్నారు. పార్లమెంటులో మహిళలు 33శాతం రిజర్వేషన్ పెంచిన ఘనత మోదీకి దక్కుతుందన్నారు. ప్రపంచంలో 120దేశాలు పర్యటించి గొప్ప విదేశాంగ విధానాన్ని రూపొందించారన్నారు.

### క్రమశిక్షణ గల పార్టీని గెలిపించుకోండి

### బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు గరికపాటి

బీజేపీ అంటేనే క్రమశిక్షణతో కూడుకున్న పార్టీ అని, సాధారణ కార్యకర్త నుంచి ప్రధాని వరకు అందరూ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటారన్నారు. చాయ్ అమ్మిన మోదీని ప్రధానిని చేసిన ఘనత కేవలం బీజేపీకే దక్కుతుందన్నారు. కార్యర్తలు కష్టపడి పనిచేయాలని సూచించారు. కష్టపడ్డ ప్రతీ ఒక్కరికి గుర్తింపు లభిస్తుందని, పార్లమెంటు ఎన్నికల్లో మరోసారి మోదీ నినాదంతో ముందుకు పోవాలన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ మన్ను శ్రీనివాస్ రెడ్డి, ములుగు నియోజకవర్గ ప్రభారి పోలేపల్లి నరోత్తమ్ రెడ్డి, రాష్ట్రకార్యవర్గ సభ్యులు అజ్మీర కృష్ణవేణి నాయక్, చింతలపూడి భాస్కర్ రెడ్డి, అసెంబ్లీ అభ్యర్థి అజ్మీర ప్రహ్లాద్, బానోత్ దేవిలాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్, గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్,భూక్య రాజునాయక్, జిల్లా పదాధికారులు ఏనుగు రవీందర్ రెడ్డి, భూక్య జవహర్ లాల్, శిలమంతుల రవీంద్రాచారి, కర్ర సాంబశివ రెడ్డి, మేడిశెట్టి ఓమ్రా, దొంతిరెడ్డి వాసుదేవ రెడ్డి, చల్లూరి మహేందర్, చింతలపూడి కొండారెడ్డి, దొంతిరెడ్డి రవి రెడ్డి, జినుకల కృష్ణకర్ రావు, మహ్మద్ యాకుబ్ పాషా, దొంతిరెడ్డి రాకేష్ రెడ్డి, జాడీ రామరాజు నేత, మండల అధ్యక్షులు గాదం కుమారస్వామి, పైడకుల మల్లేష్, మద్దినేని తేజరాజ్, మల్లెల రాంబాబు, రాజశేఖర్, పల్నాటి సతీష్, ఆకుల సత్యనారాయణ ఆట్లూరి రఘురాం, సీనియర్ నాయకులు సూర్యదేవర విశ్వనాథ్, అల్లె శోభన్, ఇమ్మడి రాకేశ్ యాదవ్, గంగిశెట్టి రాజకుమార్, యాద సంపత్, బైకాని మహేందర్, విజేందర్, కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# డోర్నకల్ బిఆర్ఎస్ నేతల చేరికలు ఎప్పుడు...?

## కాంగ్రెస్ పార్టీలో చేరిన నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ముఖ్యనేతలు

డోర్నకల్ మార్చ్ 22: మేజర్ న్యూస్ (సూర్య): డోర్నకల్ నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి నూకల.నరేష్ రెడ్డి మాజీ ఓ.డి.సి.ఎం.ఎస్ చైర్మన్ నూకల.వేణుగోపాల్ రెడ్డి,నూకల.అభినవరెడ్డి, మురళీధర్ రెడ్డి, బాలుచౌహన్, బానోత్.రాంలాల్, తోపాటు మరి కొంతమంది ముఖ్యనేతలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి. శ్రీనివాస్ రెడ్డి డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ మాజీ పార్లమెంట్ సభ్యులు రామసహాయం.సురేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.


### డోర్నకల్ టిఆర్ఎస్ నేతల చేరికలు ఎప్పుడు??

డోర్నకల్ మున్సిపల్ చైర్ పర్సన్ వాంకుడోత్ వీరన్న వైస్ చైర్మన్ కేశపోయిన. కోటిలింగం,వార్డ్ కౌన్సిలర్లు బసిక.అశోక్, బోడ అమల, మాజీ ఉపసర్పంచ్ సురేందర్ కుమార్ జైన్ పాలడుగు నాగేశ్వరరావు జడ్పిటిసి సభ్యురాలు కమల రామనాథం మాజీ జెడ్పిటిసి సభ్యులు గొర్ల సత్తిరెడ్డిలు మరి కొంతమంది బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతారని డోర్నకల్ లో విస్తృతంగా ప్రచారం జరుగుతుంది అయితే వీరి చేరికకు తాత్కాలికంగా బ్రేక్ పడింది.డోర్నకల్ జైన్ భవన్ లో ఇటీవలన జరిగిన మహబూబాబాద్ బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటరీ సన్నాక సమావేశానికి వీరు గైర్హాజరు కావడంతో పార్టీ మారతారని జోరుగా ప్రచారం సాగుతుంది మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ బిఆర్ఎస్ పార్టీలో అన్ని పదవులు అనుభవించి అక్రమంగా సంపాదించుకొని మండల పరిధిలోని పోలీస్ స్టేషన్, ఎమ్మార్వో, ఎంపీడీవో కార్యాలయంలో పనులు వారికి అనుకూలంగా జరిపించుకున్నా నేతలు పార్టీని వదిలి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఫైర్ అయ్యారు.బిఆర్ఎస్ పార్టీని వీడినవారు కనీసం వార్డు సభ్యులుగా గెలవలేరని తెలిపారు.కానీ ఎంతమంది బిఆర్ఎస్ పార్టీ వీడిన పార్టీకి ఇటువంటి నష్టం లేదని ధీమా వ్యక్తం చేశారు.

### కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మనోభావాన్ని దెబ్బతీస్తున్న అధిష్టానం

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా డాక్టర్ రామచంద్రనాయక్ యాబై మూడు(53)వేల మెజార్టీతో అఖండ విజయాన్ని సొంతం చేసుకున్నాడు దీంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో ఆనందాలకు అవధులు లేకుండా పోయాయి బిఆర్ఎస్ పార్టీ నుండి ఎంత పెద్ద నాయకులు వచ్చినా కానీ కాంగ్రెస్ పార్టీలోకి తీసుకోవద్దని కార్యకర్తలు అధిష్టానానికి తీర్మానం చేసి పంపిన గాని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మాత్రం బిఆర్ఎస్ పార్టీ నేతలను కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకోవడం వలన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మనోభావాన్ని గౌరవించడం లేదని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు లోలోపల





మదన పడుతున్నారు.పార్లమెంట్ ఎన్నికల అనంతరం త్వరలో జరగబోయే మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ ఎన్నికల్లో అప్పుడు కాంగ్రెస్ పార్టీలో అందరూ ఐకమత్యంగా ఉంటారా?? అనేది అనుమానమే వర్గ విభేదాలు తలెత్తుతాయి అనేది జగమెరిగిన సత్యం..!!అధికారం లేకుంటే పార్టీలో ఉండలేరా? కష్ట కాలంలో పార్టీ ఉన్నప్పుడు పార్టీని కాపాడవలసిన ముఖ్య నేతలు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడం కన్నతల్లి పాలు తాగి మర్చిపోవడమేనని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు రానున్న రోజుల్లో డోర్నకల్ నియోజకవర్గంలో రాజకీయం రసవత్తంగా మారనుందని చర్చ మొదలైంది. నాయకులుమాత్రమే పార్టీని మారుతున్నారు తప్ప కార్యకర్తలు మారడం లేదని చర్చ జరుగుతోంది..

### ఇక వర్గపోరు తప్పదా..?

డోర్నకల్ నియోజకవర్గంలో ఒకే పార్టీలో ఉన్నప్పటికీ నాయకుల మధ్య వర్గ పోరు అనేది మొదటి నుండే ఉంది కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు ఎమ్మెల్యే రెడ్యానాయక్ నూకల నరేష్ రెడ్డి మధ్య వర్గపోరు ఉండేది బిఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఎమ్మెల్సీ మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మధ్యన వర్గ పోరు ఉండేది ఇది కార్యకర్తలకు తెలిసిన నగ్నసత్యమే అయినప్పటికీ పార్లమెంటు ఎన్నికల్లో ఇరువర్గాలకు చెందిన నాయకులు,కార్యకర్తలు కలిసిపని చేస్తున్నారు అసెంబ్లీ ఎన్నికల ముందు తాళ్లూరి.హనుమ,మాద లావణ్య శ్రీనివాస్,తాళ్లూరి గంగాధర్ మరి కొంతమంది ముఖ్య నేతలు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో హవా నడుస్తుంది మరి కొంతమంది నేతలు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు.వారు చేరితే కాంగ్రెస్ పార్టీలో మరోసారి వర్గపోరు తప్పదని కార్యకర్తలు అంటున్నారు..అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తల పరిస్థితి ఏంటానేది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది???


# ఫొటోగ్రఫిలో ఫక్రుద్దీన్‌కు మరో పసిడి


## ఉత్తమ చిత్రంగా కోమురవెల్లి శివసత్తుల ఫొటో

## ఓపెన్ కలర్ ఫొటో విభాగంలో పతకం

## జాతీయ స్థాయిలో మరిపెడ కీర్తి పతాక

మరిపెడ,మార్చి 22,మేజర్ న్యూస్(సూర్య): ఒక చిత్ర వంద వాఖ్యాలతో సమానం. ఒక చిత్రం ఆ సన్నివేశంలోని ఎన్నో భావాలను చూపరులకు వ్యక్త పరుస్తుంది. ఒక చిత్రం ప్రాంతం లేదా ప్రదేశాల భావ సారుప్యతను ప్రపంచానికి వ్యక్త పరుస్తుంది.. అలాంటి చిత్రాన్ని ఒడిసి పట్టే నైపుణ్యం ఫొటో గ్రాఫర్ సొంతం.. అలాంటి ఎన్నో చిత్రాలను తన కెమెరాలో బంధించి ప్రపంచానికి ఫొటోగ్రఫిలో కొత్త కొత్త కోణాలను పరిచయం చేసిన వ్యక్తి మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలానికి చెందిన షేక్ ఫక్రద్దీక్. సుమారు






20ఏళ్ల నుంచి ఫొటో గ్రాఫర్ గా ఎన్నో ప్రాంతాలు సందర్శించి విభిన్న జాతుల సంస్కృతులను సైతం తన కెమెరాలో బంధించి బాహ్య ప్రపంచానికి పరిచయం చేశారు. రాష్ట్ర స్థాయి నుంచి మొదలుకొని ప్రపంచ స్థాయి ఫొటో గ్రఫి పోటీల్లో పాల్గొన్నా ఆయన్ని ఎన్నో పురస్కారాలు వరించాయి. ప్రతి మనిషిలోనూ ఓ కళా పోషణ ఉన్నట్లు ఆయన తీసే ప్రతి చిత్రంలోనూ ఓ కొత్త దనం ఉట్టిపడుతుందని తోటి ఫొటోగ్రాఫర్లు, చూసిన వారు అభిప్రాయం వ్యక్తపరుస్తారు. ఈ నేపథ్యంలోనే ఆయన తీసి చిత్రాలకు మరో పసిడి పురస్కారం వరించింది. ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫోటోగ్రఫీ, పీఎంపీ క్లబ్ సంయుక్తంగా జాతీయస్థాయి లో నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీలో జాతీయ స్థాయిలో సుమారు 200మంది ఫొటోగ్రాఫర్లు పలు రాష్ట్రాల నుంచి పాల్గొన్నారు. పోటీలో మరిపెడకు చెందిన షేక్ ఫక్రుద్దీన్ తన కెమెరాలో బంధించిన కోమరవేల్లి శివసత్తుల ఫొటోకు ఓపెన్ కలర్ విభాగం లో పసిడి పతకం లభించింది. జాతీయస్థాయిలో పసిడి పతకాన్ని గెలుపొందిన ఫక్రుద్దీన్ ను ఫొటోగ్రాఫర్లు, సామాజిక నేతలు, అభినందించారు.



## రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

వేలేరు మార్చి 22 సూర్య న్యూస్: హనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని మల్లికుదుర్ల గ్రామానికి చెందిన జడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు ఆశిష్ మణి కాంతులు జిల్లా స్థాయి సబ్ జూనియర్స్ సాఫ్ట్బాల్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనారు.రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఈనెల 23 24 తేదీలలో ఆలేరులో జరిగే క్రీడలలో పాల్గొంటారని హెడ్మాస్టర్ జయసాగర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ జిల్లా స్థాయి పోటీలు హన్మకొండ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ తరపున నిర్వహించబడ్డాయి ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ జయసాగర్ ఉపాధ్యాయులు అనిత, శీను, రాజు,విజయేందర్ రెడ్డి రషీ, వీరభద్రయ్య పి.టి. సుమలత,గోపాల్, క్రీడాకారులను అభినందించారు

## 26న జరిగే సొసైటీ మహాజనసభ వాయిదా

### చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): ఈనెల 26న మంగళ వారం నిర్వహించనున్న చెన్నారావుపేట సొసైటీ 67వ సాధారణ మహాజన సభను వాయిదా వేస్తున్నట్లు చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి శుక్రవారం తెలిపారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో కోడ్ అమల్లో ఉన్నందున మహా జన సభను వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. మహాజనసభ సమావేశ తదుపరి తేదీని ఎన్నికల అనంతరం ప్రకటిస్తామని ఆయన వివరించారు.

## కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎంపీ వద్దిరాజు రవిచంద్ర నిధులు కేటాయించాలి

### మున్నూరు కాపు సంఘం మండల ప్రధాన కార్యదర్శి పాశం రమేష్

నెల్లికుదురు, మార్చి22(న్యూస్-10): సంక్షేమ పథకాలలో మా వాటా దక్కాలని మున్నూరు కాపు సంఘం మండల ప్రధాన కార్యదర్శి పాశం రమేష్ పటేల్ అన్నారు.శుక్రవారం మండలంలోని రామన్నగూడెం గ్రామ మున్నూరు కాపు సంఘం నూతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. మండలంలో రామన్నగూడెం అత్యధికంగా మున్నూరు కాపులు ఉన్నారని,గతంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం స్థలం కొనుగోలు చేశామని ప్రజాప్రతినిధులు స్పందించి హాల్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు.బీసీల్లో అత్యధిక జనాభా కలిగిన మున్నూరు కాపులకు ప్రభుత్వ పథకాలలో వాటా దక్కే ఒకే విధంగా పోరాటం చేయాలన్నారు. గ్రామ నూతన కమిటీ అధ్యక్షులుగా 'కనకం కృష్ణయ్య' మున్నూరు కాపు గ్రామ కమిటీ అధ్యక్షులుగా కనకం కృష్ణయ్య, ఉపాధ్యక్షులుగా గాండ్లరాజు,సూరం లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శిగా కనకం వీరయ్య,కోశాధికారిగా ఆకుతోట రాజ్ కుమార్,గౌరవ అధ్యక్షులు బండి సోమయ్య,గౌరవ సలహాదారులుగా ఆకుతోట సోమనర్సయ్య,కార్యవర్గ సభ్యులుగా సింగంశెట్టి కొమరయ్య గోలి యాదగిరి ఆకుతోట ఉప్పలయ్య,గాండ్ల వెంకన్న లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సంఘ సీనియర్ నాయకులు పాశం వీరయ్య, ఆకుతోట రామయ్య తో పాటు పాల్గొన్నారు.

## ఓటు హక్కు అవగాహన సదస్సు



పెద్ద వంగర మార్చి 22 సూర్య మేజర్ న్యూస్: పెద్ద వంగర మండలంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు ఈరోజు జరిగిన సమావేశంలో పెద్దవంగర మండల రెవెన్యూ శాఖ గిర్ధవార్ లస్కర్ మరియు గెజిటెడ్ హెచ్ఎం బుధవారం శ్రీనివాస్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ఈ కార్యక్రమం అన్నారు ఓటు అనేది హక్కు మాత్రమే కాదు బాధ్యత అని పేర్కొన్నారు ఓటు వేయకపోతే మనం ప్రశ్నించే హక్కును కోల్పోతాం అని చెప్పారు బిఎల్వోలు తప్పనిసరిగా ఓటింగ్ ప్రక్రియలో ఓటింగ్ శాతాన్ని పెంచాలని ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో పెద్ద వంగర మండలంలోని రెవెన్యూ శాఖ సిబ్బంది మరియు బుధ రపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటును వినియోగించుకోవాలి




### జిల్లా అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్

జనగాం అర్బన్, మార్చి 22, సూర్య న్యూస్: 18 ఏళ్లు నిండి ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని స్టేషన్ రోడ్డులో గల ప్రభుత్వ జూనియర్ గరల్స్ కాలేజీలో లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఓటు హక్కుపై అవగాహన కల్పించేందుకు బూత్ లెవెల్ స్వీప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటింగ్ శాతాన్ని పెంచేందుకే ఈ స్వీప్ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఓటు అనేది హక్కు మాత్రమే కాదు బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఓటుచాలా విలువైందని, ఓటు వేయకపోతే మనం ప్రశ్నించే హక్కును కోల్పోతాం అని చెప్పారు. బీఎల్వోలు తప్పనిసరిగా ఈ ఓటింగ్ ప్రక్రియలో పాల్గొని, ఓటింగ్ శాతాన్ని పెంచాలని వారికి సూచించారు. ఓటు ప్రాముఖ్యతను వివరించి ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. మరణించిన ఓట్లు, డబుల్ ఓట్లను గుర్తించి చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం 20 మందికి ఓటు గురించి అవగాహన కల్పించాలని, అప్పుడే వంద శాతం పోలింగ్ కు అవకాశం ఉంటుందని తెలిపారు.

అనంతరం అదనపు కలెక్టర్, ఆర్డీఓ, సంబంధిత అధికారులు, బీఎల్వోలు, ఓటర్లు, తదితరులు ఓటరు ప్రతిజ్ఞ చేశారు. అంతకుముందు సంబంధిత అధికారులు, రెవెన్యూ, మునిసిపల్ సిబ్బంది, బీఎల్వోలు, ఆశాలు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జనగామ సహాయ రిటర్నింగ్ అధికారి అండ్ ఆర్డీఓ కొమురయ్య, డీఏఓ వినోద్ కుమార్, డీఈవో రాము, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డిటి జగన్, తహసిల్దార్ వెంకన్న, బీఎల్వోలు, ఓటర్లు, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.






## అక్కల్ చెడలో ఘనంగా పోషణ పక్వాడ్ కార్యక్రమం

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని అక్కల్ చెడ గ్రామంలో అంగన్వాడి కేంద్రం ఆవరణలో పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ తూటి పావని పాల్గొని మాట్లాడారు. సరైన పోషణ ఆరోగ్య తెలంగాణ లక్ష్యంతో పోషక లోపం లేని గ్రామాలను తీర్చిదిద్దడం కోసం అంగన్వాడీల ద్వారా గర్భిణి స్త్రీలకు, చిన్నపిల్లలకు పౌష్టిక ఆహారం అందించడంలో అంగన్వాడి కేంద్రాలు ముందు భాగాన నిలుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణి స్త్రీలు చిన్న పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని అవగాహన కల్పించారు. ఇంటిలో అనుకూలంగా అందుబాటులో ఉండే చిరుధాన్యాలను, ఆకుకూరలను కూరగాయలను ప్రదర్శన నిర్వహించారు.వాటి ద్వారా వచ్చే పోషక విలువల గురించి వివరించారు. మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. అంతేకాక చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చిన్నారులతో తల్లులతో ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని చేపట్టారు. అదేవిధంగా చేతుల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ లు నూనె కవిత, కూనమల్ల స్వరూప, ఆయాలు పెండ్యాల జ్యోతి, బాదావత్ ఆగమ్మ, గ్రామ మహిళలు, తల్లులు, చిన్నారులు, పాల్గొన్నారు.




## అత్యంత వైభోపేతంగా లక్ష్మీనరసింహస్వామి

# కళ్యాణ మహోత్సవం...!



### మొక్కులు చెల్లించుకున్న భక్తులు

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): ప్రతి ఏడాది హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని కోనాపురం గ్రామ శివారులోని గుట్టపై కొలువుదీరిన శ్రీ లక్ష్మి నరసింహస్వామి కళ్యాణ మహోత్సవాన్ని గురువారం రాత్రి అత్యంత వైభోపేతంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ కళ్యాణ వేడుకలను నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రజలందరు కళ్యాణం వీక్షించేలా ఏర్పాట్లను చేశారు. అదేవిధంగా భక్తులందరికి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కసివొజ్జల శివకృష్ణాచార్యులు, అయ్యగార్ల బృందం శంకరా శాస్త్రి, గురుబ్రహ్మాచార్య, నాగరాజు, రణధీర్, కౌశిక్, నితిన్, సాయిశర్మ, గ్రామ ఎంపీటీసీ గుండాల మహేందర్, మాజీ సర్పంచ్ వెల్దే సుజాత- సారంగం, మాజీ ఉప సర్పంచ్ మండల నరసింహారాములు, గ్రామస్తులు ఉప్పుల రఘుపతి, మండల అనిల్,



గంధం నాగరాజు, ఎడ్ల నరేందర్ రెడ్డి, మల్లేశం, ఇసంపల్లి రాజు, ఠాగూర్ సిద్దు, నూనె చిరంజీవి, నామాల రవి, కుల పెద్ద మనుషులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



### భీమదేవరపల్లి బిఆర్ఎస్ అధ్యక్షులుగా మండల సురేందర్



భీమదేవరపల్లి, మార్చి 22 (సూర్య మేజర్ న్యూస్) భీమదేవరపల్లి టిఆర్ఎస్ పార్టీ నూతన అధ్యక్షులుగా కొత్తపల్లి ఎంపీటీసీ మండల సురేందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం సింగపూర్ లోని మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ కాలేజీలో ఏర్పాటుచేసిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మండల సురేందర్ ను అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అధ్యక్షునిగా నియమించిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు, జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ కు, ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్ కు, జడ్పిటిసి వంగ రవీందర్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు,. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్, హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్ ,జెడ్పిటిసి వంగ రవీందర్, ఎంపీటీసీలు యాటపోలు రాజమణి శ్రీనివాస్, లలిత శ్రీనివాస్, మాజీ ఎంపీపీ సంఘ సంపత్ యాదవ్, కొత్తకొండ దేవస్థానం మాజీ చైర్మన్ మాడిశెట్టి కుమారస్వామి, మాజీఎంపిటిసి తాళ్ల జయంత్, రజిని చారి, కొత్తకొండ టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కోక్కరకొండ రాజు, ముల్కనూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు సదానందం గట్ల నర్సింగాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు సుకుమార్, తదితరులతోపాటు ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### ఎమ్మార్పీఎస్ నర్సంపేట డివిజన్ ఇన్చార్జిగా ఆకుల పెల్లి ఉప్పలయ్య



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): ఎమ్మార్పీఎస్ నర్సంపేట డివిజన్ ఇన్చార్జిగా ఆకుల పెల్లి ఉప్పలయ్యను శుక్రవారం నియమించారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ఆదేశాల మేరకు నర్సంపేట డివిజన్ ఇన్చార్జిగా చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన ఆకులపల్లి ఉప్పలయ్యను నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉప్పలయ్య మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ఎమ్మార్పీఎస్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు దళితరత్న కేదాసి మోహన్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మెట్టుపల్లి కొమురయ్య, రాష్ట్ర నాయకులు పోలుమారి బాలస్వామి, జిల్లా అధికార ప్రతినిధి కొమ్ముల బిక్షపతి, జిల్లా నాయకులు మంచాల వెంకన్న, ఎర్రోళ్ల సుదర్శన్, వడ్డూరి కుమారస్వామి, తీగల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకొండ వీరన్న హుండీ ఆదాయం 9 లక్షల,54 వేలు



భీమదేవరపల్లి, మార్చి 22 (సూర్య మేజర్ న్యూస్) తెలంగాణలో ప్రసిద్ధి చెందిన మండలంలోని కొత్తకొండ లో గల శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం హుండీ లు విప్పగా నోట్లు 8,88,835/-, నాణెములు 65,270/- మొత్తము రూపాయలు 9,54,105/- ఆదాయము రాగా బంగారం వెండి వస్తువులు ఏమీ రాలేదు. 9 విదేశీ కరెన్సీ నోట్లు వచ్చినట్లు కార్యనిర్వాహణాధికారి పి . కిషన్ రావు తెలిపారు.

శుక్రవారం కొత్తకొండ దేవాలయంలో గత రెండు మాసంల ఆదాయం మార్చి సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ ఇన్స్పెక్టర్ డి అనిల్ కుమార్, కార్యనిర్వాహణాధికారి కిషన్ రావు పర్యవేక్షణలో హుండీ లేక్కించారు . ఈ కార్యక్రమంలో కొత్తకొండ గ్రామ ఎంపీటీసీ యాటపోలు రాజమణి శ్రీనివాస్ ,మాజీ ఉపసర్పంచ్ సిద్ధమల కృష్ణ ,మాజీ చైర్మన్ పిడిశెట్టి కనకయ్య , సిద్ధమల్ల వెంకటేష్, కొంగొండ సమ్మయ్య, కొక్కరకొండ రాజు, జోడు ముంతల రమేష్, బుర్ర రంజిత్ గౌడ్ ,శ్రీ సరస్వతి సేవా సమితి కొత్తకొండ సభ్యులు ,గోమాత సేవా సమితి హుస్నాబాద్ సభ్యులు, వెంకటేశ్వర సేవా సమితి వరంగల్ సభ్యులు , ఆలయ అర్చకులు ఉప ప్రధాన అర్చకులు కంచనపల్లి రాజయ్య అర్చకులు వీరభద్రయ్య,తాటికొండ రమేష్, సిబ్బంది సంజీవరావు, కొండూరి రవీందర్, రాజమౌళి ,రాజేందర్, బిక్షపతి ,రాజు తో పాటు సిబ్బంది హుండీ లెక్కింపులో పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

శాయంపేట ,మార్చి 22 ,సూర్య న్యూస్: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో హనుమకొండ జిల్లా లోని శాయంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మైలారం లోని పాఠశాలలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శుక్రవారం పరిశీలించారు. ఏర్పాటు చేయనున్న ఆయా పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, టాయిలెట్స్, ర్యాంప్, తదితర సదుపాయాల కల్పనను కలెక్టర్ పరిశీలించారు. ఆయా పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లను,



సదుపాయాలను స్థానిక అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల్లో మొత్తం ఓటర్ల సంఖ్య ఎంత, కొత్తగా నమోదైన ఓటర్ల సంఖ్య ఎంత, మార్పులు చేర్పుల గురించి స్థానిక బిఎల్ఓలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మైలారంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు





అందించే మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. మధ్యాహ్నం భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు




నాణ్యమైన భోజనాన్ని అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా శాయంపేట తహసిల్దార్ సుభాషిణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## చెక్ పోస్ట్ ను తనిఖీ చేసిన కలెక్టర్

హనుమకొండ జిల్లా నడికుడ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ఎస్.ఎస్.టి చెక్ పోస్టును జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. చెక్ పోస్ట్ కు సంబంధించిన రికార్డులను కలెక్టర్ పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. చెక్ పోస్ట్ వద్ద వాహనాలకు తనిఖీకి సంబంధించి స్టాటిస్టికల్ సర్వేలెన్సు టీంకు పలు సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, పరకాల నడికుడ తహసిల్దార్లు భాస్కర్, నాగరాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.




# పర్వతగిరి అంగడివేలం ఖరారు

పర్వతగిరి (మార్చి22) సూర్య న్యూస్: పర్వతగిరి అంగడి వేలం ఖరారు అయినట్లు స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో శంకర్ తెలిపారు. 2024 –2025 ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 8 లక్షల 11 వేలకు నర్సంపేటకు చెందిన పాలకుర్తి ప్రభాకర్ దక్కించుకున్నట్లు చెప్పారు. సరైన వేలం పాట రానందున గ్రామపంచాయతీకి సంబంధించి 20 రూములకు ఈనెల 28న తిరిగి వేలంపాట నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు రాజు, మహేంద్ర, ఎంపీఓపాక శ్రీనివాస్, సెక్రటరీ రఘు, సిబ్బంది కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



# పేదవారికి అండగా మేముఉన్నాం

### ఆర్థిక సహాయం అందించిన యువత



ఖానాపూర్ మర్చి 22,సూర్య న్యూస్ : ఖానాపూర్ మండలంలోని మంగలవారిపేట గ్రామానికి చెందిన కంగాళీ రమేశ్ అకాల మరణం చెందగా గ్రామనికి చెందినా గ్రామ పెద్దలు,యువకులు మరియు ఇతర గ్రామాలకి చెందిన వారి సహకారంతో, సాయం చేయడానికి ముందుకు వంచిన ధనహృధయులకు ప్రతిఒక్కరికి ధన్యవధాలు. ఇలాగే ఈ మంగళవారి పేట గ్రామంలో ఎలాంటి పేదవారికైనా అకస్మాత్తుగా ఏమి జరిగిన మీకు మేము వున్నామని పెద్ద మనసుతో ఆదుకోవాలి అని కోరుతున్నాము.వారి కుటుంబానికి మొత్తం 15617 రూపాయలు, ఒక క్వింటా బియ్యం ఆర్థిక సహాయంగా అందివ్వటం జరిగింది. మంగళవారిపేట గ్రామానికి చెందిన కంగాలి రమేష్ అకాల మరణం చెందగా అదే గ్రామానికి చెందిన లోకాసాని రంజినీకాంత్ రెడ్డి మరియు విజ్జగిరి అశోక్, గోపగాని హరి మృతిని కుటుంబ సభ్యులకీ 100కిలోల బియ్యం ఇవ్వడం జరిగింది. మాకు సహాకరించిన వారికీ ధన్యవాదాలు అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలొ నాగేశ్వర్ రావు,బాబు రమేష్, లింగయ్య, ఐమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

# సెక్టోరల్ అధికారులకు శిక్షణ కార్యక్రమం

### పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా అవగాహన



వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చ్ 22 మేజర్ న్యూస్ (సూర్య)బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హల్ లో శుక్రవారం సెక్టోరల్ అధికారులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. రానున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణ లో భాగం గా శిక్షణను అందజేస్తున్నట్లు ప్రధాన శిక్షకులు తెలిపారు.ఈ సందర్భం గా మాట్లాడుతు 106- వరంగల్ (తూర్పు)నియోజక వర్గ పరిధి కి చెందిన సెక్టార్ ఆఫీసర్ల కు శిక్షణ అందజేసే కార్యక్రమం లో భాగం గా శిక్షకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పరిధి లో మండు వేసవి లో ఎన్నికలు జరుగనున్న దృష్ట్యా పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీరు,ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని నీడ కోసం పోలింగ్ కేంద్రాల్లో షామియానాలు వేయించాలని కోరారు. పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటుచేయించాల్సిన కనీస సౌకర్యాలు (ఏ ఎమ్ ఎఫ్) గురించిన అవగాహన కల్గి ఉండాలని, ఎన్నికల నిర్వహణ దృష్ట్యా సమస్యాత్మక సున్నిత పోలింగ్ కేంద్రాలు గుర్తించడం, సంబంధిత ప్రోఫార్మాలు నింపడం, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల నిర్వహణ , పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు నిర్వహించాల్సిన బాధ్యతలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగేశ్వర్ రావు మాస్టర్ ట్రైనర్లు సందీప్ కుమార్ కనకయ్య, వాసు, నాగరాజు, శ్రావణ్, ఆర్ ఐ లు కీర్తన్, జలపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్యం పట్ల మహిళలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 22, మేజర్ న్యూస్: పోషకా హార సమస్యలు తలెత్తకుండా మహిళలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం హనుమకొండ లష్కర్ బజార్‌లోని శిశు గృహ, కాలేజ్ ఎట్ హోమ్ ప్రాంగణంలో పోషణ అభియాన్, గర్భిణులకు సామూహిక సీమంతం, చిన్నారులకు అన్న ప్రాసన కార్యక్రమాలనుజిల్లా మహిళాభివృద్ధి , శిశు సం క్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ మహిళలు, చిన్నారులు పోషకాహారం తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా మహిళలు రక్తహీనత సమస్యలు తలెత్తకుండా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని పేర్కొన్నారు. జిల్లాలోని అంగన్‌వాడీకేంద్రాల్లో గర్భిణీలు,బాలింతలు, చిన్నారులకు బలవర్ధకమైన ఆహారాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. చిన్నారులకు బాలామృతం తదితర పౌష్టికా హారాన్ని అందిస్తూ బరువు, ఎత్తు పెరిగేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. చిన్నారుల్లో పోషకాహార సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. బరువు తక్కువగా ఉన్న చిన్నారులకు పౌష్టికాహారం అందించడం ద్వారా ఆరోగ్యవంతులుగా తీర్చి దిద్దేందుకు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. మహిళాభివృద్ధి, శిశు ఆరోగ్యం , పోషకాహారం జాగ్రత్త లపై గత ఆరు సంవత్సరాలుగా అవగాహన సదస్సులు నిర్వహించడం సంతోషకరమన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ పండుగ వాతావరణం నెలకొందన్నారు. బల బాలికలు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలను కొనసాగించాలన్నారు. జిల్లా సంక్షేమ అధికారి కె. మధురిమ మాట్లాడుతూ జిల్లాలోని మూడు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరధిలోని మండలాలలో పోషకాహార లోపం లేని సమాజ నిర్మాణం కోసం ఐసిడిఎస్ కృషి చేస్తుందని చెప్పారు. అనంతరం కలెక్టర్ సిక్తా పట్నాయక్ పలువురు





చిన్నారుల తల్లులను శాలువలతో సన్మానించారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, పరకాల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ భాగ్యలక్ష్మి, ప్రవీణ్ కుమార్, సుమలత, మెరుగు శ్రీనివాస్, దూడం నగేష్, చైతన్య, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రత పోలీసుల లక్ష్యం

### పార్లమెంట్ ఎన్నికలలో

### నిర్భయంగా ఓటు వేయండి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి

### అడిషనల్ ఎస్పీ, తొర్రూర్

### డి.ఎస్పి .వి. సురేష్

తొర్రూర్ మార్చ్ 22 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలో పాల కేంద్రం నుండి తొర్రూర్ మెయిన్ రోడ్డు గుండా మహబూబాబాద్ జిల్లా అడిషనల్ ఎస్పీ, తొర్రూర్ డిఎస్పి, సిఐలు ఎస్సైలు పోలీస్ జవాన్లతో పోలీస్ కవాత్ నిర్వహించినారు. ప్రజలకు రక్షణగా స్థానిక పోలీస్ యంత్రాంగం జిల్లా యంత్రాంగం కేంద్ర బలగాలతో ప్రజల రక్షణకు మేము ఉన్నాం. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు పార్లమెంట్ ఎన్నికలలో



నిర్భయంగా వారికి నచ్చిన అభ్యర్థిని ఎన్నుకొవటానికి నిర్భయంగా ఓటు వేయగలరని ప్రజల రక్షనే మా బాధ్యత అని అన్నారు.

## ఎన్‌సిసి శిక్షణకు విద్యార్థుల ఎంపిక



భీమదేవరపల్లి, మార్చి 22 (సూర్య మేజర్ న్యూస్) మండలంలోని గట్ల నర్సింగాపూర్ లో గల గుండవరం సత్యవతి శ్రీనివాసరావు మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్ సి సి కి ఎంపిక కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులకు ఎన్ సి సి కి పరీక్ష ద్వారా ఎంపిక పోటీలు నిర్వహించారు. ఇందులో 7వ, తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలు ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు ఎం.కుమారస్వామి మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాల దశ నుండి ఎన్ సి సి ప్రోగ్రాంలో శిక్షణ ఇవ్వడం ద్వారా వారికి మంచి క్రమశిక్షణతో పాటుగా దేశభక్తి నేర్చుకుంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ సిసి కమాండర్స్.పాఠశాల ఎన్ సి సి ఇంచార్జ్ అశోక్ కుమార్. బి.ఈర్య, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రణధీర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయురాలు టీ ఉమా పాల్గొన్నారు.

# కోలోరెక్టల్ కాన్సర్ పై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి



### డాక్టర్ కూరపాటి రమేష్

### అవగాహన గోడ పత్రాల ఆవిష్కరణ

హనుమకొండ టౌన్, మార్చి 22, మేజర్ న్యూస్ : కోలోరెక్టల్ కాన్సర్ పై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి అని కూరపాటి హాస్పటల్ వైద్యులు డాక్టర్ కూరపాటి రమేష్ అన్నారు. శుక్రవారం కూరపాటి హాస్పటల్ ఆధ్వర్యంలో రూపొందించిన కోలన్ క్యాన్సర్ కు సంబంధించి ప్రజలలో అవగాహన కల్పించడం కోసం గోడపత్రికలను కూరపాటి హాస్పిటల్స్ యాజమాన్యం డాక్టర్ కూరపాటి రాధికా రమేష్ ఆవిష్కరించి చైతన్య రథంను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ మాట్లాడుతూ ప్రస్తుత జీవన విధానంలో పెద్దపేగు కాన్సర్ కూడా ఒక మహమ్మారి ల వ్యాప్తి చెందింది.మలం లో రక్తం పడటంను సాధారణ పైల్స్ గా భావించి నాటు వైద్యుల సలహాలు తీసుకోవడం లేటుగా గుర్తించడం,50 సంవత్సరాల వయసు పైబడిన వారిలో ఎక్కువ గా గుర్తించడం వలన కాన్సర్ బారిన పడాల్సి వస్తుంది అని అన్నారు. మలంలో రక్తం పడటాన్ని ప్రారంభ దశలలో నే గుర్తించి డాక్టర్ సలహాలు పొందటం వలన కాన్సర్ నుండి విముక్తి పొందవచ్చు అని తెలిపారు.

డాక్టర్ రాధికా మాట్లాడుతూ స్త్రీలలో కూడా ఇటువంటి ఇబ్బందులు ఉన్నా సిగ్గు బిడియం వలన తగిన సమయం లో డాక్టర్ గారి సలహాలు తీసుకోకపోవడం వలన వ్యాధి బారిన పడాల్సి వస్తుంది సరైన సమయంలోనే తగిన సలహాలు తీసుకోవాలని సూచించారు. వీటిని ముందుగా గుర్తించి తగిన చికిత్స తీసుకోగలిగితే కాన్సర్ బారిన పడే అవకాశాలు తక్కువగ ఉంటాయి అని వివరించారు , ఈ కార్యక్రమంలో కూరపాటి హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రంలో ఇద్దరు కానిస్టేబుల్స్ సస్పెన్షన్

### జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

కేసముద్రం,మార్చి 22, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇద్దరు కానిస్టేబుల్స్ పై ఇటీవల ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో సదరు కానిస్టేబుల్స్ పై విచారణ చేసినట్లు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ.. పోలీస్ శాఖలో పనిచేస్తూ ఇలాంటి చర్యలకు పాల్పడటం దురదృష్టకరమని తెలిపారు.ఈ ఘటనలో చట్ట వ్యతిరేకంగా ప్రవర్తించిన ఇద్దరు కానిస్టేబుల్స్ సాంబయ్య, వీరన్నలను సస్పెండ్ చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.చట్టం పరిధిలో అందరూ సమానమే అని, పోలీసులైనా,ప్రజలయినా చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని ఇష్టం వచ్చినట్లుగా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం తప్పదని జిల్లా ఎస్పీ అన్నారు. భవిష్యత్తులో పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ ఇలాంటి చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.ఇట్టి విషయమై ఎవరూ కూడా సామాజిక మాధ్యమాల్లో అలజడి సృష్టించవద్దని విజ్ఞప్తి చేశారు.జిల్లా ప్రజల క్షేమం కోసమే పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ తెలిపారు.

# అభివృద్ధే నా లక్ష్యం



## కేంద్రంలో ఏ ప్రభుత్వం ఉన్నా నిధులు తెస్తా అభివృద్ధి చేసి చూపిస్తా

## ఐదేళ్లలో బండి సంజయ్ ఎంపీగా ఉండి ఎన్ని నిధులు తెచ్చాడు

## కరీంనగర్ మాజీ ఎంపీ, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమార్

భీమదేవరపల్లి, మార్చి 22 (సూర్య మేజర్ న్యూస్): అభివృద్దే నా లక్ష్యం..కేంద్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా కూడా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు తీసుకొస్తానని...అధికార బీజేపీ కేంద్ర ప్రభుత్వంలో ఎంపీగా ఉన్న బండి సంజయ్ కరీంనగర్ అభివృద్ధి కి ఐదు రూపాయలు తీసుకురాలేదని....కానీ నేను 2014నుంచి 2019 వరకు ఎంపీగా ఉన్న సమయంలో కరీంనగర్ కు వెయ్యి కోట్లతో స్మార్ట్ సిటీ తీసుకొచ్చానని, హైదరాబాద్ నగరంతో పోటీ పడే విధంగా కరీంనగర్ ను తిర్చిదిద్దడం జరిగిందని, కరీంనగర్ లో ఐటీ టవర్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినిపల్లి వినోద్ కుమార్ అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి బీఆర్ఎస్ నాయకులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా బోయినిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ నేను ఎంపీగా ఉన్న సమయంలో మనోహరబాద్ నుంచి కొత్తపల్లి వరకు రైల్వే లైన్ మంజూరు చేయించడం జరిగిందని, ప్రస్తుతం సిద్ధిపేట వరకు రైలు నడుస్తుందని, 2025 డిసెంబర్ వరకు కొత్తపల్లి వరకు రైలు నడుస్తోందని పేర్కొన్నారు. కరీంనగర్ లో ట్రిబుల్ ఐటీ కోసం 50 ఎకరాల స్థలం కేటాయించడం జరిగిందని....2019లో ఎంపీగా తాను ఓటమి చెందిన తర్వాత ప్రస్తుత ఎంపీ బండి సంజయ్ పట్టించుకోకపోవడంతో బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు తరలించిందని పేర్కొన్నారు.ఎల్కతుర్తి నుంచి భూపాలపల్లి,సిరోంచ వరకు జాతీయ రహాదారి తెచ్చానని పేర్కొన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తనను ఎంపీగా గెలిపిస్తే రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేసి చూపిస్తానని...కేంద్రంలో, రాష్ట్రంలో ఏ ప్రభుత్వాలు అధికారంలో ఉన్న కూడా అభివృద్ధి కి నిధులు తెచ్చి ప్రజలకు అందుబాటులో ఉండి పని చేస్తానని తెలిపారు.కరీంనగర్ ఎంపీగా ఐదేళ్లలో నయాపైసా పని చేయని బండి సంజయ్ ఉపాధిహామీ పథకానికి నిధులు తెచ్చానని మాట్లాడటం విడ్డూరంగా ఉందని... అంగన్ వాడి, ఇతర కేంద్ర ప్రభుత్వ పథకాలు బండి సంజయ్ పుట్టక ముందు నుంచి ఉన్నాయని పేర్కొన్నారు. అభివృద్ధి కోసం నిధులు తీసుకురావడం చేతగాకనే బండి సంజయ్ గాలిమాటలు. మాట్లాడుతున్నారని అన్నారు.

### బండి సంజయ్ బడి తేలేదు...గుడి తేలేదు

బండి సంజయ్ ఒక్క గుడి తేలేదు..ఒక్క నవోదయ బడి సాధించలేదు...ఇప్పుడు ఏం అభివృద్ధి చేశాడని ప్రజల వద్దకెళ్లి ఓట్లు అడుగుతున్నారని దుయ్యబట్టారు. తాను ఎంపీగా ఉన్న సమయంలో కరీంనగర్ చుట్టుపక్కల నాలుగు జాతీయ రహాదారుల కోసం గళమెత్తానని, హైదరాబాద్ నుంచి రామగుండం వరకు ఉన్న జాతీయ రహాదారిని ఎక్స్ ప్రెస్ వే గా మార్చాలని మాట్లాడటం జరిగిందన్నారు.కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి కోసం...ప్రజల సమస్యలపై ప్రశ్నించే తనను పార్లమెంట్ కి పంపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఒడితేల సతీష్ కుమార్ , బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకృష్ణ రావు,జడ్పీ చైర్మన్ సుధీర్ బాబు, ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్, జడ్పీటీసి వంగ రవిందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మండల సురేందర్, ఎంపీటీసీలు యాట పోలు రాజమణి శ్రీనివాస్ ,లలిత శ్రీనివాస్, మాజీ సర్పంచ్ లు, బీఆర్ఎస్ నాయకులు మాడిశెట్టి కుమారస్వామి, కొక్కరకొండ రాజు, సంఘ సంపత్ యాదవ్ ,రజినా చారి, మండలంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచ్లు ,బిఆర్ఎస్ నాయకులుతదితరులు పాల్గొన్నారు.





## సరిహద్దు చెక్ పోస్ట్ తనిఖీ చేసిన సిపి అంబర్ కిషోర్ ఝ



ఆత్మకూరు ,మార్చి 22,(సూర్య న్యూస్): పార్లమెంట్ ఎన్నికలు తేదీల ప్రకటనతో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా చెక్ పోస్టుల ను ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ సరిహద్దయిన కటాక్షపూర్ ఎన్నికల చెక్ పోస్ట్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భముగా చెక్ పోస్ట్ సిబ్బంది నిర్వహిస్తున్న తనిఖీ తీరు పోలీస్ కమిషనర్ పరిశీలించందంతో పాటు, చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న భద్రత సిబ్బందితో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. తనిఖీ సమయాల్లో ప్రజలతో మార్యాదపూర్వకముగా వ్యవహరించాలని. అలాగే వారికి ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా జాగ్రత్త పడాలని. అదే సమయంలో అప్రమత్తం గా విధులు నిర్వహించాలని పోలీస్ కమిషనర్ భద్రత సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీల్లో ఆత్మకూర్ ఇన్స్ స్పెక్టర్ క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

## వైద్య కళాశాల పనులను పరిశీలించిన కలెక్టర్ ప్రావీణ్య

నర్సంపేట మేజర్ న్యూస్ (సూర్య): నర్సంపేట పట్టణ శివారు జిల్లా ఆసుపత్రిలోని వైద్య కళాశాలలో ఈ విద్యా సంవత్సరం తరగతులు ప్రారంభించుటకుచర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం నర్సంపేటలో 250 పడకల జిల్లా ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించి, మిగిలి ఉన్న ఫర్నిచింగ్ పనులను త్వరితంగా పూర్తి చేసి ఈ విద్యా సంవత్సరంలో వైద్య కళాశాల తరగతులు ప్రారంభించాలన్నారు. ఈ సందర్భంగా వైద్య కళాశాలలో మౌలిక సదుపాయాల ఏర్పాట్ల గురించి అధికారులను అడిగి తెలుసుకుని పటిష్ట





నిర్వహణకు కలెక్టర్తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి,కళాశాల ప్రిన్సిపల్ కిషన్, టీఎస్ ఎంఐడిసి అసిస్టెంట్ డైరెక్టర్ రాజగోపాల్ తహాసిల్దార్ విశ్వప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


# చెత్త తరలింపు ప్రక్రియలో వేగం పెంచాలి

### బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

### క్షేత్రస్థాయిలో సానిటేషన్, నీటి సరఫరా తీరు పరిశీలన

వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చ్ 22 మేజర్ న్యూస్ (సూర్య)చెత్త తరలింపు ప్రక్రియలో వేగం పెంచాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు.క్షేత్ర స్థాయి పర్యటనలో భాగం గా శుక్రవారం ఉదయం కమీషనర్ వరంగల్ పరిధి లోని ఉర్సు, కరీమాబాద్, రంగశాయి పేట, జన్మభూమి





జంక్షన్ తదితర ప్రాంతాల్లో, పారిశుద్ధ్యం, నీటి సరఫరా తీరు ను పరిశీలించిన కమీషనర్ పటిష్టంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా కమీషనర్ మాట్లాడుతూ నీటి వృధా ను అరికట్టడానికి ఆన్ ఆఫ్ వాల్వు లను ఏర్పాటు చేసుకునేలా చూడాలని, గార్బేజ్ నిర్వహణ ప్రణాళిక బద్ధం గా జరగాలని,చెత్త నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని, స్వచ్ఛ ఆటో ల ద్వారా చెత్త తరలింపు ప్రక్రియ జరగాలని కమీషనర్ అన్నారు.ఇట్టి కార్యక్రమంలో సీఎం హెచ్ ఓ డా. రాజేష్ ఈ ఈ శ్రీనివాస్ సానిటరీ సూపర్వైజర్ సాంబయ్య ఏఈ మోజామిల్ సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మురళి నాయక్

కేసముద్రం,మార్చి 22, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం, బేరువాడ గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ, మృతుడు బానోత్ రమేష్ అదే గ్రామానికి చెందిన ఓ రైతు వ్యవసాయ బావిలో పూడిక తీసేందుకు కూలి పని కోసం వెళ్లి, పనిచేస్తూ విద్యుత్ షాక్ తో మృతి చెందిన విషయం పాఠకులకు విధితమే.కాగా విషయం తెలుసుకున్న మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ శుక్రవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ... మృతుడు రమేష్ కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, పార్టీ కోసం ఎంతో కష్టపడిన రమేష్ మృతి చెందడం ఎంతో బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో బేరువాడ గ్రామ మాజీ సర్పంచ్ ముదిగిరి సాంబయ్య, మాజీ జడ్పీటీసీ సభ్యులు బండారు వెంకన్న తో పాటు పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.

# పార్టీని విస్తృతపరిచేందుకు నియామకాలు



నర్సంపేట మేజర్ న్యూస్ (సూర్య ): పట్టణంలో బీజేపీ పార్టీని విస్తృతపరిచేందుకు జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ ఆదేశానుసారం పట్టణ పార్టీ అధ్యక్షులు శీలం రాంబాబు ఆధ్వర్యంలో పట్టణ ఇంచార్జ్ గుడిపూడి రాధాకృష్ణ సమక్షంలో పట్టణ కమిటీ, మోర్చా కమిటీలను ఎన్నిక చేసినట్లు బీజేపీ శ్రేణులు తెలిపారు.పట్టణ ఉపాధ్యక్షులుగా మల్యాల సాంబమూర్తి, కందికొండ శ్రీనివాస్, మద్దెల శ్రీనివాస్, కందగట్ల నాగరాజు, వల్లాజీ నరేందర్, ఠాకూర్ శివ సింగ్పట్టణ ప్రధాన కార్యదర్శులుగా కొంపెల్లి రాజేందర్, గూడూరు సందీప్,పట్టణ కార్యదర్శులుగా చేను నరేష్, సామల ప్రవీణ్, వరంగంటి రాజ్ కుమార్, గనే సోమయ్య, ప్రశాంత్, ఠాకూర్ విజయ్ సింగ్,కోశాధికారిగా పానుగోటి రవీంద్ర చారీ లు అలాగే బీజేవైఎం పట్టణ అధ్యక్షులుగా అచ్చ దయాకర్,బీజేవైఎం ఉపాధ్యక్షులుగా కోమండ్ల సప్తగిరి రెడ్డి,జుర్రు అనిల్, రాయపురపు దుర్గ, మాస్ శివ,బీజేవైఎం ప్రధాన కార్యదర్శులు గా కుసుమ భవాని శంకర్, యెషబోయిన సాయి,బీజేవైఎం కార్యదర్శిగా చిలువేరు అన్వేష్,కిసాన్ మోర్చా గా కందికొండ ప్రభాకర్, ఓబీసీ మోర్చాగా,థౌటం నిశాంత్,ఎస్ టి మోర్చా గా దుగ్యాల సమ్మయ్య,ఎస్ సి మోర్చా గా చిలుక కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినదని పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, పట్టణ నాయకులకు ఎన్నికైన వారు కృతజ్ఞతలు తెలిపారు.

## పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్



నర్సింహుల పేట మార్చి 22 సూర్య మేజర్ న్యూస్: పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్. శుక్రవారం మధ్యాహ్నం మహబూబాబాద్ ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణంలో మొక్క నాటి పరిసరాలనుపరిశీలించారు. పోలీస్ స్టేషన్లో ఉన్న పలు రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తపరిచారు. అలాగే సిబ్బందితో సమావేశమై రాబోవు పార్లమెంటు సాధారణ ఎన్నికల పట్ల అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు చేశారు. కార్యక్రమములో తొర్రూరు డిఎస్పి వీపురి సురేష్ మరియు తొర్రూరు సిఐ శ్రీ సంజీవ్, స్థానిక ఎస్సై గండ్రాతి సతీష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీతారామచంద్రస్వామి ఆలయ గోపురం సుదర్శన చక్రం పునః ప్రతిష్ట

ఏటూరునాగారం మార్చి 22మేజర్ న్యూస్ సూర్య: ఏటూరు నాగారం మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం గోపురం సుదర్శన చక్రం ప్రతిష్టాపన పూజలు శుక్రవారం అంగరంగవైభవంగా జరిగాయి. వేదపండితులు హగ్రివచారి, మురళి మోహన్, మణికంటశర్మ, అర్చకులు నాగేశ్వర్రావుశర్మలు గణపతి పూజ, సుదర్శనహోమం, మండ పారాధన పూజలు నిర్వహించి 10.2లకు సుదర్శన చక్రాన్ని ఆలయం గోపురం పై ప్రతిష్టించారు. అనంతరం పూర్ణహుతి కార్యక్రమాన్ని చేపట్టారు. దిష్టికుంభం పూజలు చేసి ఆలయానికి దిష్టి తీశారు. జలాధి వాసం, ధాన్యాదివాసం, పుష్పాభిషేకం, పూర్ణోత్సవ పూజలను నిర్వహిం చారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంతో చుట్టు పక్కల మండలాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి అన్నదాన్ని స్వీకరించారు. దాతలు పెద్ద ఎత్తున తరలివచ్చి విరాళాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మోడెం



రమేష్, అడహక్ కమిటీ సభ్యులు దీనబాంధుస్వామి, అలువాల శ్రీనివాస్, పెండ్యాల సంతోష్, బాల్య ప్రసాద్, బ్రహ్మం, చిత్తుబొత్తుల సదానందం, గంపల శివకుమార్, కత్తెర శ్రీనివాస్, మాజీ చైర్మన్ పోగుల లక్ష్మీనారాయణ,



తదితరులు పాల్గొన్నారు.

## టేకుమట్ల ఎస్ఐ ప్రసాద్‌ను కలిసిన సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మల్లేష్



టేకుమట్ల మార్చి 22 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల పోలీస్ స్టేషన్లో నూతనంగా విధులు నిర్వహిస్తున్న ఎస్సై ప్రసాద్ ను జయశంకర్ భూపాలపల్లి జిల్లా సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ లిపరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీసు వ్యవస్థ ఎంతగానో పాటుపడుతుందని, మండల పరిధిలోని ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తున్న ఎస్సై ప్రసాద్, పోలీస్ సిబ్బంది కిప్రత్యేక కృతజ్ఞతలని మారేపల్లి మల్లేష్ అన్నారు.

## ట్రెజరీ ఉద్యోగులకు అభినందనలు తెలిపిన పెన్షనర్లు

నర్సంపేట మేజర్ న్యూస్ సూర్య ): ఆర్థిక సంవత్సరం పూర్తి అవుతున్న సందర్భంగా స్థానిక ఎస్టీవో సిబ్బంది ని శుక్రవారం ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు సన్మానించారు. స్థానిక ఎస్ టీ వో కార్యాలయంలో ఏటీడి చెనర్జీ,సీనియర్ అకౌంటెంట్లు కృష్ణప్రసాద్,అనూష, విష్ణు, భునేష్ లను సన్మానించి వారి సేవలను ఉద్యోగ, ఉపాధ్యాయి, పెన్షనర్లు కొనియాడారు. ఈ కార్యక్రములో ఉపాధ్యాయ సంఘ నాయకులు శాన ఉమామహేశ్వర్, పెన్షనర్ల సంఘం అధ్యక్షా,కార్యదర్శిలు ఈశ్వరయ్య,, లింగయ్య, నాయకులు పాల్గొన్నారు.

# వేసవిలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి



## అన్ని గ్రామాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 22 మేజర్ న్యూస్: వేసవిలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు.వేసవిలో మంచినీటి సమస్య రాకుండా చేపట్టాల్సిన చర్యలపై శుక్రవారం కలెక్టర్ కార్యాలయం నుండి రెవిన్యూ, పంచాయతి రాజ్, ఆర్ డబ్ల్యూ ఎస్, మండల ప్రత్యేక అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు సత్వరమే చర్యలు చేపట్టాలని అన్నారు. వేసవిలో నీటి సమస్య ఉన్న గ్రామాలను ముందే గుర్తించి యుద్ధ ప్రాతిపదికన గ్రామాలలో ఉన్న జనాభాకు అనుగుణంగా నీటి సరఫరాకు ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రామాలలో నిరుపయోగంగా ఉన్న బోర్లు, చేతి పంపులను మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. త్రాగునీరు వృధా కాకుండా గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గత సంవత్సరం నీటి ఎద్దడిని ఎదుర్కొన్న గ్రామాలను ముందే గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రామస్థాయిలో ఉన్న నీటి సమస్యలపై పంచాయతీ కార్యదర్శి, ఎంపీఓలు, గ్రామపంచాయితీ ప్రత్యేక అధికారులకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని పైప్ లైన్ లీకేజీలు అరికట్టి, నీరు వృధా కాకుండా రక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు.

వృధాను అరికట్టేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని, దుర్వినియోగం జరిగితే చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ఉన్న బోర్ వెల్స్, చేతి పంపులు మ్యాపింగ్ చేయాలని, మ్యాపింగ్ చేయడం ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉంటుందని తద్వారా నీరు వృధా చేయు ప్రాంతాల్లో నీరు ఆదా చేయుటకు అవకాశం ఉంటుందన్నారు. మంచినీటి సమస్య వచ్చిన ప్రాంతాల్లో ఎంపిడిఓ, ఆర్ డ బ్ల్యూ ఎస్, మండల ప్రత్యేక అధికారులు పర్యటించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జడ్పి సీఈఓ విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈ ఈ నిర్మల, జిల్లా ఉద్యాన అధికారి సంజీవ రావు, మత్స్యశాఖ అధికారి అవినాష్, మండల ప్రత్యేక అధికారులు, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడివోలు, ఆర్ డబ్ల్యూ ఎస్, గ్రిడ్ అధికారులు, పంచాయతి కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.


# అక్రమ లే అవుట్ వెంచర్లు చేస్తే కఠిన చర్యలు

## బల్దియా సిటీ ప్లానర్ వెంకన్న

## బల్దియా పరిధి లోని 31వ డివిజన్ శాయంపేటలో

## అక్రమ వెంచర్ల తొలగింపు

వరంగల్ ప్రతినిధి మార్చ్ 22 మేజర్ న్యూస్ (సూర్య)అక్రమ లేఔట్ వెంచర్లు చేస్తే కఠిన చర్యలు తప్పవని బల్దియా బల్దియా సిటీ ప్లానర్ వెంకన్న అన్నారు.శుక్రవారం నగర పరిధి లోని 31 డివిజన్ శాయంపేట్ రెవెన్యూ గ్రామం సర్వే నంబర్ 350, 351 లలో అనుమతులు పొందకుండా అక్రమంగా చేసిన లే ఔట్ ను పట్టణ ప్రణాళిక విభాగం అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఖలీల్ ఆద్వర్యం లో డిఆర్.ఎఫ్ సిబ్బంది, జె.సి.బి. డోజర్ సహాయం తో వెంచర్లలో ఏర్పాటు చేసిన మట్టి రోడ్లు, హద్దురాళ్లను తొలగించారు. వారికి నోటీసులు జారీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రేటర్





వరంగల్ నగర పరిధి లో వెంచర్లు చేయాలనుకుంటే ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం టి.ఎస్. బి-పాస్ ద్వారా దరఖాస్తు చేసుకొని అనుమతులు పొందిన తరువాత మాత్రమే నిబంధనకు లోబడి వెంచర్లు చేయడం, హద్దు రాళ్లు ఏర్పాటు చేయడం వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని, నిబంధనలు బేఖాతరు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్లాట్లు కొనుగోలు చేయాలనుకునే వారు నిబంధనల ప్రకారం లే ఔట్ల కు అనుమతులు ఉన్న సమగ్ర సమాచారం తెలుసుకున్న తర్వాతే కొనుగోలు చేయాలని, అక్రమ లే ఔట్ లలో ప్లాట్లు కొని ఇబ్బందులు పడి, ఆర్థికం గా నష్టపోవద్దని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.